ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 15.05.2024 సమయం: 18:10 గంటలు

ముఖ్యాంశాలు

1. పౌరసత్వ సవరణ చట్టం అమలులోకి వచ్చిన తర్వాత మొట్టమొదటి విడత పౌరసత్వ ధృవీకరణ పత్రాలను హోంమంత్రిత్వ శాఖ ఈరోజు పలువురికి అందజేసింది.
2. తెలంగాణలో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో తమ పార్టీకి రెండంకెల స్థానాలు దక్కుతాయని బీజేపీ రాష్ట్రశాఖ అధ్యక్షుడు కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.
3. రాష్ట్రంలో రైతుల కోసం 120 లక్షల ప్యాకెట్ల పత్తి విత్తనాలను మార్కెట్ లో అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.
4. రాజకీయాలను పక్కన పెట్టి రైతుల నుంచి తక్షణం వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**CAA CITIZENSHIP**

పౌరసత్వ సవరణ చట్టం అమలులోకి వచ్చిన తర్వాత మొట్టమొదటి విడత పౌరసత్వ ధృవీకరణ పత్రాలను ఈరోజు జారీ చేశారు. కొత్త ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో కేంద్రహోంశాఖ కార్యదర్శి అజయ్ కుమార్ భళ్లా, 14 మందికి పత్రాలను అందించారు. ఈ సంవత్సరం మార్చి 11న జారీ చేసిన పౌరసత్వ సవరణ చట్టం ముఖ్యాంశాలను గురించి హోంశాఖ కార్యదర్శి

వివరించారు. పౌరసత్వ కోసం దరఖాస్తు చేసుకున్నవారిని ఈ సందర్భంగా అభినందించారు. **(NSD)**

**KISHNREDDY**

తెలంగాణలో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో తమ పార్టీకి రెండంకెల స్థానాలు దక్కుతాయని బీజేపీ రాష్ట్రశాఖ అధ్యక్షుడు కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఢిల్లీలో ఈరోజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. మోదీ మళ్లీ ప్రధాని కావాలన్న ఆకాంక్ష తెలంగాణ గ్రామాల్లో స్పష్టంగా కనిపించిందని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రాహుల్ గాంధీ కొత్త హామీలిచ్చి, పాత హామీల గురించి మాట్లాడలేదన్నారు. ఆంధ్రప్రదేశ్లో ఎన్డీయే కూటమి విజయం ఖాయమని, దేశవ్యాప్తంగా ఎన్డీయేకు 400 సీట్లు తథ్యమని కిషన్ రెడ్డి వివరించారు.**(EDITOR)**

**COTTON CULTIVATION**

రాష్ట్రంలో రైతుల కోసం 120 లక్షల ప్యాకెట్ల బోల్ గార్డ్ 2 విత్తనాలను మార్కెట్ లో అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది. ఈ ఖరీఫ్ సీజన్ లో రాష్ట్రంలో 60.53 లక్షల ఎకరాల్లో రైతులు పత్తి సాగు చేస్తారని ప్రభుత్వం అంచనా వేస్తుంది. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈరోజు సచివాలయంలో వ్యవసాయశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ నెలాఖరు కల్లా విత్తనాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. 2021 సంవత్సరంలో 60.53 లక్షల ఎకరాల్లో పత్తి పంట సాగు చేయగా, 2023లో 45.17 లక్షల ఎకరాలకు తగ్గిపోయిందని, అంతర్జాతీయ విపణిలో డిమాండ్ పెరిగినందు వల్ల రాష్ట్రంలో పతి విస్తీర్ణం పెంచేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పత్తి విత్తనాల ప్యాకెట్ కు కేంద్రప్రభుత్వం 864 రూపాయల కనీస మద్దతు ధర నిర్ణయించిందని చెప్పారు. నిర్ణీత ధరకు మించి అమ్మడానికి వీలు లేదని, దీనిపై నిఘా ఉంచాలని, నకిలీ విత్తనాలు అమ్మకుండా చర్యలు తీసుకోవాలని కూడా మంత్రి ఆదేశించారు. **(PN)**

**EC AP**

ఆంధ్రప్రదేశ్ లో చెలరేగిన ఎన్నికల అనంతర హింసను కట్టడి చేయడంలో జరిగిన వైఫల్యంపై వివరణ ఇవ్వాలని ఆ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీలను  కేంద్రం ఎన్నికల సంఘం కోరింది. రేపు ఢిల్లీలో తమను స్వయంగా కలిసి పూర్తి వివరాలు తెలియజేయాలని ఆదేశించింది. నిన్న రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో జరిగిన హింసాత్మక ఘటనలను ఎన్నికల సంఘం తీవ్రంగా పరిగణించింది. ఎట్టిపరిస్థితిలోనూ ఇలాంటివి జరగకుండా చూడాలని ఆదేశించింది. **(NSD)**

**SC NEWS CLICK**

న్యూస్ క్లిక్ స్థాపకుడు ప్రబీర్ పురకాయస్థను విడుదల చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఆయన జ్యుడిషియల్ రిమాండ్ ప్రతి ఇవ్వలేదని, అందువల్ల ఆయన అరెస్ట్ చెల్లదని జస్టిస్ బీఆర్ గవాయ్, సందీప్ మెహతలతో కూడిన ధర్మాసనం చెప్పింది.  ప్రబీర్ పురకాయస్థ బెయిల్ నిబంధనలను ట్రయల్ కోర్టు విధిస్తుందని పేర్కొంది. చైనా అనుకూల నెట్ వర్క్ నుంచి న్యూస్ క్లిక్ నిధులు పొందిందని న్యూయార్క్ టైమ్స్ పరిశోధన ఆరోపించిన తర్వాత ఆయనను ఉగ్రవాది వ్యతిరేక, చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం కింద గత సంవత్సరం అక్టోబర్ 3న అరెస్ట్ చేశారు. **(NSD)**

6G

6జీ సాంకేతిక వల్ల దేశ డిజిటల్ ఆర్థిక వ్యవస్థ పటిష్టమై ఉత్పాదకత పెరుగుతుందని కేంద్ర ఎలక్ట్రానిక్స్ ఐటీ శాఖ కార్యదర్శి కిషన్ తెలిపారు. కొత్తఢిల్లీలో ఈరోజు ఆయన భారత్ 6జీ 2024 కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ... మొదటి పారిశ్రామిక విప్లవ ఫలితాలు 6జీ సాంకేతిక ప్రగతి వల్ల పునరావృతం అవుతాయని చెప్పారు. 6జీ భారీ డేటా జనరేషన్ కు దారి తీస్తుందని, కృతిమ మేధకు కూడా దోహదపడుతుందని తెలిపారు.**(NSD)**

**HANAMKONDA**

వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని స్ట్రాంగ్ రూములలో భద్రపరిచిన వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఈవీఎంలు , ఎన్నికల సా మాగ్రిని హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఈరోజు తనిఖీ చేశారు. **(PTC HNK)**

**KTR**

రాజకీయాలను పక్కన పెట్టి రైతుల నుంచి తక్షణం వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు హైదరాబాద్లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఆకాల వర్షాలతోనూ, కొనుగోలు కేంద్రాల వద్ద జాప్యంతోనూ రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పటివరకు జాబ్ క్యాలెండర్ ప్రకటించలేదని, ఉద్యోగాల నోటిఫికేషన్ ఇవ్వలేదని తెలిపారు. విద్యుత్ సరఫరా సమస్యను పంపిణీ సంస్థల ఉద్యోగులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెట్టివేయడం సరికాదని తారకరామారావు అన్నారు. **(MSL)**

**DHARNA**

ధాన్యం కోనుగోలులో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ రాజన్న సిరిసిల్లా జిల్లా కోనరావుపేట మండలం మల్కేపేటలో రైతులు ఈరోజు ధర్నా చేశారు. నెలరోజులైనా కొనుగోలు ప్రారంభించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకా ఆలస్యం చేస్తే కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. **(PTC)**

**RAJANNA SIRICILLA**

సహకార సంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయాలను వేగవంతం చేయాలని , కామారెడ్డి జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్ , అధికారులను కోరారు. ఈరోజు నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ..

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నిల్వ ఉన్న  ధాన్యం బస్తాలను ట్రా న్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు లారీల ద్వారా తీసుకువచ్చి రైస్ మిల్లులలో దింపే విధంగా పౌరసరఫరాల ఉప తాసిల్దార్లు చూడాలని తెలిపారు. **(PTC)**

**THIRUPA GOVERNOR**

హైదరాబాద్ మాదాపూర్ లోని చిత్రమయిలో ఏర్పాటైన స్పెక్ట్రమ్ చిత్రకళా ప్రదర్శనను త్రిపుర గవర్నర్ ఎన్. ఇంద్రసేనా రెడ్డి ప్రారంభించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, గోవా రాష్ట్రాలకు చెందిన ఏడుగురు చిత్రకారులు రూపొందించిన శిల్పాలు, చిత్రలేఖనాలను ఈ ప్రదర్శనలో పొందుపరిచారు. కళాకారులను గవర్నర్ ఈ సందర్భంగా అభినందించారు. సినీ దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ, సంగీత దర్శకుడు మహిత్ నారాయణ్, తదితరులు పాల్గొన్నారు. **(PN)**

**THUNDERSTORM**

రాగల ఐదు రోజుల్లో తెలంగాణలోని పలు ప్రాంతాల్లో ఉరుములు మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసే అవకాశముందని వాతావరణ కేంద్రం తెలిపింది. రాష్ట్రంలో వచ్చే వారం రోజులపాటు అక్కడకక్కడ  తేలికపాటి నుంచి ఓ మాదిరి వర్షం గాని, జల్లులు గాని కురవచ్చునని తెలిపింది. గత 24 గంటల్లో కొన్ని చోట్ల వర్షం కురిసింది. నిజామాబాద్లో అత్యధికంగా నిన్న 41.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. **(PN)**

**NAGARKUNOOL COLLECTOR**

నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలో  జాతీయ రహదారి పనులు , భూసేకరణ పనులను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. రెవెన్యూ , జాతీయ రహదారి అధికారులతో భూసేకరణ పనులు  , జాతీయ రహదారి పురోగతి పనులపై ఆయన ఈరోజు సమీక్ష నిర్వహించారు. **(PTS NGRKL)**

**TRAGEDY**

ఖమ్మం జిల్లా బోనకల్లు మండలం ముష్టికుంట్ల వద్ద ఒక కారు అదుపు తప్పి చెట్టుకు ఢీకొని నిప్పంటుకున్న ఘటనలో ఇద్దరు మరణించారు. మరో ఇద్దరు గాయపడ్డారు. గాయపడిన వారిని ప్రభుత్వాస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. బాధితులు మామిళ్లగూడానికి చెందినవారిని పోలీసులు తెలిపారు. **(PTC)**

**KARIMNAGAR BC STUDY**

టీఎస్పీఎస్సీ, గ్రూప్- 1, యూపీఎస్సీ, సివిల్ సర్వీసెస్ కు శిక్షణార్థులను ఎంపిక చేసేందుకు ప్రిలిమ్స్ గ్రాండ్ టెస్ట్ లు నిర్వహిస్తున్నట్లు కరీంనగర్ బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షా విధానం ఆఫ్ లైన్ పద్ధతిలో ఉంటుందని , ఆసక్తి ఉన్న ఉమ్మడి జగిత్యాల , పెద్దపల్లి, కరీంనగర్ జిల్లా అభ్యర్థులు www.tsbcstudycircle.cgg.gov.in వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు .( **PTC KNR)**

**BJP**

నల్గొండ-వరంగల్-ఖమ్మం పట్టభద్రుల శాసనమండలి స్థానానికి ఈ నెల 27న జరిగే ఎన్నికకు సంబంధించి బీజేపీ ఎన్నికల సంఘం సన్నాహాక సమావేశం నిర్వహించింది. ఆ పార్టీ తరఫున గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి పోటీ చేస్తున్నారు. లోగడ సభ్యునిగా ఉన్న డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి జనగామ నుంచి శాసనసభ్యునిగా ఎన్నికైనందున రాజీనామా చేయడంతో ఈ ఎన్నిక జరుగుతుంది. **(PN)**

**KTR:** BRS Working President Taraka Ramarao demanded the State government to immediately purchase paddy from farmers by keeping aside politics. Addressing the media conference in Hyderabad today, Ramarao said farmers are facing severe hardships due to untimely rains and delay in purchasing paddy at purchasing centres. Stating that farmers are facing severe losses, the BRS leader said the State agriculture slipped into crisis like situation. He alleged that the Congress government has not declared any job calendar and not notified two lakh jobs as was assured. He also found fault with Chief Minister Revanth Reddy, who allegedly attributed power supply issues to employees of distribution companies.